# ఐపీఎస్‌టీఎస్‌బీ అధ్యక్షులుగా
# డా.కంభంపాటి





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఖమ్మం జిల్లా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డా.కంభంపాటి నారాయణ రావు భారతీయ మానసిక వైద్యుల సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఖమ్మంలోని మమత హాస్పిటల్‌లో జరిగిన రాష్ట్ర మానసిక వైద్యుల సమావేశంలో డా.కంభంపాటి నారాయణరావును రాష్ట్ర కమిటీ అధ్యక్షులుగా ఎన్నుకున్న సందర్భంగా ఆయనకు జిల్లాలోని పలువురు ప్రముఖులు, రాజకీయ, సామాజిక వర్గాలతో పాటు పలువురు వైద్యులు అభినందనలు తెలిపారు. కాగా ఖమ్మం జిల్లా నుండి రాష్ట్ర మానసిక వైద్యుల సంఘం అధ్యక్షులుగా ఎన్నుకున్న సందర్భంగా కెరటం న్యూస్ పత్రిక ఇంచార్జీ వనం నాగయ్య, జిల్లా మార్కెటింగ్ సీనియర్ మేనేజర్ రాజేందర్ రెడ్డి, సచిన్ తదితరులు డా.కంభంపాటి నారాయణ రావును పూలబొకేతో పాటు శాలువా కప్పి సత్కరించారు.